ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ 01.04.2025 సమయం 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశంలో కాలుష్య మహమ్మారిని తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాలు ఉత్తమ మార్గమని కేంద్ర రోడ్డు, రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు.
2. చిలీ అధ్యక్షుడు గాబ్రియల్ బోరిక్ ఫాంట్ ఐదు రోజుల పర్యటనకై ఈరోజు మన దేశం చేరుకుంటారు.
3. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఏకీకృత పింఛను పథకం యుపిఎస్ ఈరోజు నుంచి అమల్లోకి రానుంది.
4. గత రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో ముంబై ఇండియన్స్ జట్టు 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్‌జట్టును ఓడించింది.

**GADKARI- E VEHICLES**

దేశంలో కాలుష్య మహమ్మారిని తగ్గించడానికి ఎలక్ట్రిక్ వాహనాలు ఉత్తమ మార్గమని కేంద్ర రోడ్డు, రవాణ, జాతీయ రహదారుల శాఖ మంత్రి నితిన్ గడ్కరీ అన్నారు. థానే లో నిన్న శ్రీకాంత్ బాపత్ ల్యాబ్ ఈ సైకిల్ ను ప్రారంభించి ఆయన మాట్లాడుతూ... మన దేశంలో వాయు కాలుష్యం అతిపెద్ద సమస్యగా ఉందని, ఈ మహమ్మారిని నిర్మూలించడానికి మన దేశం బాధ్యత తీసుకుందని అన్నారు. 2030 కల్లా ఎలక్ట్రిక్ వాహనాల ఉత్పత్తిలో భారత్ అగ్రస్థానంలో ఉంటుందని, పెట్రోల్, డీజిల్, ఎలక్ట్రిక్ కార్ల ధరలు ఒకేలా ఉంటాయని గడ్కరీ అన్నారు.

**NSD**

**MORN PREZ-RBI CEREMONY**

రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ఈరోజు ముంబైలో జరిగే 90వ రిజర్వ్ బ్యాంకు వార్షిక వేడుకల ముంగింపు కార్యక్రమంలో పాల్గొంటారు. ఈ కార్యక్రమానికి కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా, మహారాష్ట్ర ముఖ్యమంత్రి దేవేంద్ర ఫడ్నవీస్, తదితర ప్రముఖులు హాజరవుతారు. ఆర్బిఐ గవర్నర్ సంజయ్ మల్హోత్రా స్వాగతోపన్యాసం చేస్తారు. కాగా, ద్రౌపది ముర్ము ముంబైలో రెండు రోజుల పర్యటనకై నిన్న సాయంత్రం ముంబై చేరుకున్నారు. విమానాశ్రయంలో రాష్ట్ర గవర్నర్ సిపి రాధాకృష్ణన్, ఉప ముఖ్యమంత్రి ఏక్ నాథ్ షిండే రాష్ట్రపతికి స్వాగతం పలికారు.

**NSD**

**CHILE PREZ VISIT**

చిలీ అధ్యక్షుడు గాబ్రియల్ బోరిక్ ఫాంట్ ఐదు రోజుల పర్యటనకై ఈరోజు మన దేశం చేరుకుంటారు. ఆయన వెంట మంత్రులు, పార్లమెంట్ సభ్యులు, వాణిజ్య బృందం, ప్రముఖ చిలీ పౌరులతో కూడిన ప్రతినిధి బృందం ఉంటుంది. అధ్యక్ష స్థానంలో బోరిక్ మన దేశంలో పర్యటించబోవడం ఇదే మొదటిసారి. ఈ పర్యటన సందర్భంగా బోరిక్ ఈ మధ్యాహ్నం ప్రధానమంత్రి నరేంద్రమోదీతో విస్తృత చర్చలు జరుపుతారు. బోరిక్ రాష్ట్రపతి ద్రౌపది ముర్మును కలుసుకుంటారు. చిలీ అధ్యక్షుడు గౌరవార్థం రాష్ట్రపతి విందు ఏర్పాటు చేస్తారు. కాగా, చిలీ అధ్యక్షుడు ఈనెల 5వ తేదిన స్వదేశం తిరిగి వెళ్లే ముందు ఆగ్రా, ముంబై, బెంగళూరును సందర్శిస్తారు. ముంబై, బెంగళూరు లలో బోరిక్ రాజకీయ నాయకులు, వాణిజ్య, పారిశ్రామిక ప్రతినిధులు, అంకుర పరిశ్రమల నిర్వాహకులు, ఆవిష్కర్తలు, టెక్ ప్రముఖులను కలుసుకుంటారు.

**NSD**

**RIJIJU- WAQF BILL**

పార్లమెంట్ లో ప్రవేశపెట్టనున్న వక్ఫ్ సవరణ బిల్లుపై పూర్తి చర్చలో పాల్గొనాలని కేంద్ర మైనారిటీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజీజు అన్ని రాజకీయ పార్టీలకు విజ్ఞప్తి చేశారు. కొత్త

ఢిల్లీలో నిన్న ఆయన మీడియాతో మాట్లాడుతూ.... ఈ బిల్లుపై కొందరు నాయకులు తప్పుడు ప్రచారం చేస్తున్నారని, ఇది సమాజానికి, దేశానికి మంచి చేస్తుందని అన్నారు. అమాయక ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు తగదని అన్నారు. ఇప్పటికే ఈ బిల్లుపై జాయింట్ పార్లమెంట్ కమిటీ విస్తృతంగా సంప్రదింపులు జరిపిందని కిరణ్ రిజీజు తెలిపారు.

**సౌండ్ బైట్ ... కిరణ్ రిజీజు**

**NSD**

## PENSION SCHEME-UPS

కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల ఏకీకృత పింఛను పథకం యుపిఎస్ ఈరోజు నుంచి అమల్లోకి రానుంది. జాతీయ పెన్షన్ విధానం - NPS కింద కేంద్ర ప్రభుత్వం యుపిఎస్ ను ప్రవేశపెట్టింది. కాగా ఇటీవల పింఛన్ నిధి నియంత్రణ అభివృద్ధి ప్రాధికార సంస్థ PFRDA ఏకీకృత పెన్షన్ విధానం అమలు కోసం తాజా నిబంధనలను విడుదల చేసింది. ఈ నిబంధనల ప్రకారం కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులను మూడు విభాగాలుగా విభజించారు . మొదటి విభాగంలో ఈ ఏడాది ఏప్రిల్ ఒకటి నాటికి కేంద్ర ప్రభుత్వ విధుల్లో ఉన్న ఉద్యోగులు ఉండగా , రెండవ విభాగంలో ఏప్రిల్ ఒకటి లేదా ఆ తర్వాత కేంద్ర ప్రభుత్వ సేవల్లో చేరే కొత్త ఉద్యోగులు ఉంటారు . మూడవ విభాగంలో ఎన్పీఎస్ లో భాగమైన కేంద్ర ప్రభుత్వ ఉద్యో గులు, మార్చి31 నాటికి సాధారణ పదవి విరమణ ద్వారా కానీ స్వచ్ఛంద పదవీ విరమణ చేసిన వారు ఉంటారు . ఈ పథకం కింద 23 లక్షల కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు లబ్ధి పొందుతారని మా ప్రతినిధి తెలియజేస్తున్నారు. 2004 జనవరి 1 లేదా ఆ తర్వాత విధుల్లో చేరిన కేంద్ర ప్రభుత్వ ఉద్యోగులు కూడా ఈ యుపిఎస్ పథకానికి అర్హులు. ఈ కొత్త పెన్షన్ పథకానికి నమోదు చేసుకునేందుకు అర్హులైన కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులు ఈరోజు నుంచి protean CRA పోర్టల్ ద్వారా తమ ఎన్రోల్మెంట్, claim దరఖాస్తులను సమర్పించవచ్చు.

**NSD**

### INDIA- MYANMAR RELIEF

ఆపరేషన్ బ్రహ్మ కింద భారత నౌకాదళ నౌకలు సావిత్రి, సాత్పురా రవాణ చేసిన 50 టన్నుల

మానవతా సహాయం, విపత్తు నిర్వహణ సామాగ్రిని నిన్న మయన్మార్ లోని యాంగాన్ అధికారులకు ఆ దేశంలోని భారత రాయబారి అబే ఠాకూర్ అందజేశారు. మయన్మార్ భూకంపం నేపథ్యంలో అతిపెద్ద మానవతా సహాయాన్ని మొదటగా అందించిన భారతదేశం సామాగ్రిని ఆరు భారత వైమానిక దళ విమానాలు, 5 భారతీయ నౌకలు యాంగాన్ నేపితా, మాండలిల్లో ఆ దేశానికి  అందించాయని సామాజిక మాధ్యమ పోస్ట్ లో భారత రాయబారి తెలిపారు.

**NSD**

**JITENDRA - AP MINISTER**

ఆంధ్రప్రదేశ్ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ నిన్న కేంద్ర శాస్త్ర, సాంకేతిక శాఖ మంత్రి డాక్టర్ జితేంద్ర సింగ్ ను కొత్త ఢిల్లీలో కలుసుకున్నారు. రాష్ట్రంలో బయో టెక్నాలజీ సంబంధిత ప్రాజెక్టులను పెంచడంపై ప్రస్తుతం కొనసాగుతున్న కార్యక్రమాలకు కేంద్ర మద్దతు పెంపుదలపై ఇరువురు నేతలు చర్చించారు. రాష్ట్రానికి నరేంద్రమోదీ ప్రభుత్వం అందిస్తున్న నిరంతర సహాయం పట్ల సత్యకుమార్ కృతజ్ఞతలు తెలుపుతూ... ఆరోగ్య రక్షణ అభ్యుదయానికి, పారిశ్రామిక రంగానికి బయో టెక్నాలజీ సేవలను ఉపయోగించుకోవడానికి రాష్ట్రం కట్టుబడి వుందని చెప్పారు. రాష్ట్రంలో అత్యాధునిక ఆవిష్కరణలు తీసుకురావడానికి సహకారం పెరగవలసిన అవసరం ఉందన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జితేంద్ర సింగ్ మాట్లాడుతూ... కేంద్రం నుంచి పూర్తి మద్దతు లభిస్తుందని, ప్రస్తుత ప్రభుత్వానికి బయో టెక్నాలజీ రంగం ప్రాధాన్య రంగంగా ఉందని తెలిపారు.

**NSD**

**MP-LIQUOR BAN**

మధ్యప్రదేశ్ లో ఎంపిక చేసిన గ్రామ పంచాయతీల లోని 19 పుణ్య క్షేత్ర నగరాలలో ఈరోజు నుంచి మద్య నిషేధం అమలులోకి వస్తుంది. ఉజ్జయిని, ఓంకారేశ్వర్, మహేశ్వర్, మాహర్, మండలేశ్వర్, ఓర్చా, చిత్రకూట్, దతియా, పన్నా, మండ్లా, ముల్తాయ్, మండ్ సౌర్, అమర్ కంతక్ ల పట్టణ పరిధిలో అన్ని మద్యం దుకాణాలు, బార్లను ఈరోజు నుంచి మూసేస్తున్నట్లు

ప్రభుత్వ అధికారి ఒకరు ధ్రువీకరించారు. కొన్ని ఇతర గ్రామ పంచాయతీ పరిధిలో కూడా ఈ నిషేధం అమలులోకి వస్తుంది. ముఖ్యమంత్రి మోహన్ యాదవ్ ప్రకటించిన ఈ నిర్ణయానికి జనవరి 24వ తేదిన మహేశ్వర్ లో జరిగిన మంత్రి వర్గ సమావేశంలో ఆమోదం తెలిపారు.

**సౌండ్ బైట్ ... మోహన్ యాదవ్**

**NSD**

## IMD

ఈ ఏడాది ఏప్రిల్ నుండి జూన్ వరకు దేశంలోని చాలా ప్రాంతాల్లో సాధారణ గరిష్ట ఉష్ణోగ్రత కంటే ఎక్కువగా ఉంటుందని భారత వాతావరణ విభాగం ( IMD) సూచించింది. ఈ కాలంలో చాలా ప్రాంతాలలో కనిష్ట ఉష్ణోగ్రతలు సాధారణం కంటే ఎక్కువగా ఉంటాయ ని IMD తెలియజేసింది. ఏప్రిల్ నుండి జూన్ వరకు , దేశంలో ఉత్తర, తూర్పు, మధ్య, వాయువ్య ప్రాంతాల్లో సాధారణం కంటే రెండు నుండి నాలుగు రోజుల పాటు అధిక వేడి ఉండే అవకాశం ఉందని ఐఎండి డైరెక్టర్ జనరల్ డాక్టర్ మృత్యుంజయ్ మోహపాత్ర చెబుతూ...

**బైట్ - మృత్యుంజయ్ మహపాత్ర**

ఈ ఏడాది ఏప్రిల్‌లో సాధారణ వర్షపాతం నమోదయ్యే అవకాశం ఉందని డాక్టర్ మహపాత్ర తెలిపారు.

NSD

## US-RUSSIA TALKS

ఉక్రెయిన్ తో శాంతి పరిష్కారం కనుగొనేందుకు, ద్వైపాక్షిక సంబంధాలను పెంపొందించుకునేందుకు గల ఆలోచనలపై అమెరికా, రష్యాలు చర్చిస్తున్నాయని రష్యా అధ్యక్ష భవనం క్రెమ్లిన్ తెలిపింది. ఉక్రెయిన్ అధ్యక్షుడు వోలోదిమిర్ జెలెన్ స్కీ పై రష్యా అధ్యక్షుడు వ్లాదిమిర్ పుతిన్ చేసిన వ్యాఖ్యల పట్ల అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్ మీడియా సమావేశంలో ఆగ్రహించిన అనంతరం ఈ మేరకు ఒక ప్రకటన వెలువడింది. గత వారంలో అధ్యక్షుడు జెలెన్ స్కీ విశ్వసనీయతపట్ల రష్యా అధ్యక్షుడు సందేహం వ్యక్తం చేస్తూ... ఉక్రెయిన్

లో జెలెన్ స్కీ స్థానంలో ఐక్యరాజ్య సమితి మద్దతు గల ఆపద్దర్మ ప్రభుత్వం రావాలని సూచించారు. కాల్పుల విరమణ ఒప్పందం కుదుర్చుకోవడంలో రష్యా ఇతరులపై నిందలు వేస్తే ఆ దేశంపై ద్వితీయ శ్రేణి చమురు సుంకాలు విధిస్తామని రష్యా అధ్యక్షుడు అన్నారు.

NSD

**IPL T20 CRICKET**

గత రాత్రి ముంబైలోని వాంఖడే స్టేడియంలో జరిగిన ఐపీఎల్ టీ20 క్రికెట్‌లో ముంబై ఇండియన్స్ జట్టు 8 వికెట్ల తేడాతో కోల్‌కతా నైట్ రైడర్స్ జట్టును ఓడించింది. 117 పరుగుల విజయ లక్ష్యాన్ని ముంబై 12.5 ఓవర్లలో కేవలం రెండు వికెట్లు కోల్పోయి 121 పరుగుల తో సాధించింది. ముంబై ఓపెనర్ ర్యాన్ రికెల్టన్ 41 బంతుల్లో 62 పరుగులు చేసి నాటౌట్ గా నిలవగా, సూర్యకుమార్ యాదవ్ కేవలం 9 బంతుల్లో 27 పరుగులు చేసి విజయాన్ని ఖాయం చేశారు. కాగా, ఈరోజు జరిగే మ్యాచ్‌లో లక్నోలోని ఎకానా క్రికెట్ స్టేడియంలో లక్నో సూపర్ జెయింట్ జట్టు, పంజాబ్ కింగ్స్ తో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి 7.30 గంటలకు ప్రారంభమవుతుంది.

**NSD**

**BAIG:SUSHMA NP-I 31.03.2025**

**GADKARI- E VEHICLES**

**Union Minister of Road Transport and Highways Nitin Gadkari** has stated that Electric vehicles are the best option to reduce air pollution menace in the country. Mr. Gadkari inaugurated the e-bicycle through Shrikant Bapat's Lab India today in Thane, Maharashtra. The Union minister stated that air pollution is a big problem in the country but the central government has accepted the responsibility of eliminating this problem. He also expressed confidence that India will be the top in the production of electric vehicles by 2030 and added that the price of petrol, diesel and electric cars will remain the same in the coming time.

<><><>ANKITA APTE, NIVEDITA BHORKAR/MUMBAI/2133

**VISHNU MP-I 01.04.2025**

**MORN. PREZ-RBI CEREMONY**

President Droupadi Murmu will attend the closing ceremony of the 90th-anniversary celebrations of the Reserve Bank of India, RBI, in Mumbai today. Union Minister Jyotiraditya Scindia, Maharashtra Chief Minister Devendra Fadnavis, and other dignitaries will be present at the event. RBI Governor Sanjay Malhotra will deliver the welcome address**.** President Murmu arrived in Mumbai yesterday evening on a two-day visit to Mumbai. She was welcomed at the airport by Governor CP Radhakrishnan and Deputy Chief Minister Eknath Shinde.

**<><><> CB/ANKITA/NIVEDITA/MUMBAI/MAIL/0521 HRS**

**VISHNU MP-I 01.04.2025**

**CHILE PREZ VISIT**

President of Chile, Gabriel Boric Font will be on a five-day visit to India from today. He will be accompanied by a high-level delegation, including Ministers, Members of Parliament, business associations and prominent Chileans involved in the India-Chile cultural connect. This will be President Boric's first visit to India as President. During the visit, President Boric will hold talks with Prime Minister Narendra Modi this afternoon, covering the entire gamut of India-Chile relations. He will also meet with President Droupadi Murmu, who will host a banquet in his honor. President Boric will also visit Agra, Mumbai, and Bengaluru before returning to Chile on 5th of April. In Mumbai and Bengaluru, he will meet the political leadership, business and industry representatives, startups, innovators and tech leaders.

**<><><> ANAND/DIPENDRA/0354 HRS**

**SANJIO EP-I 31.03.2025**

**PENSION SCHEME - UPS (V/C)**

The Unified Pension Scheme (UPS) for Central Government employees will come into with effect from tomorrow. The UPS is introduced by the Central Government as an option under the National Pension System. The Pension Fund Regulatory and Development Authority, PFRDA has recently notified regulations for operationalisation of the UPS. The regulations pertain to three groups of central government employees. The

first category includes an existing central government employee in service as on 1st April 2025, who is covered under NPS, while the second category includes new recruits in the central government services, who join service on or after the 1st day of April 2025. The third category includes a central government employee who were part of the NPS and retired on or before 31st of this month, whether through regular retirement and voluntary retirement are eligible for UPS. Our Correspondent reports that about 23 lakh central government employees will be benefited from this scheme.

**<><>DIPENDRA/ANAND/1639**

**SANJIO EP-1 31/03/2025**

**RIJIJU- WAQF BILL**

Union Minority Affairs Minister Kiren Rijiju has appealed to all the political parties to participate in a detailed discussion on the Waqf Amendment Bill when it will be brought in Parliament. Addressing media in New Delhi, Mr Rijiju said, the Bill is ready and some leaders are spreading lies over the bill which is very detrimental to the society and the nation. He said, such attempts for misguiding the innocent people are condemnable. He said, the widest ever consultations over the bill has been done by the Joint Parliamentary Committee. Mr Rijiju said that the Committee to which the Bill was referred for wider consultations, deliberated in detail with every stakeholder.

**(Byte- Kiren Rijiu )**

**<><> Anand / Dipendra 1947**

BAIG: SUSHMA NP-1 31/03/2025

**INDIA- MYANMAR RELIEF**

Under Operation Brahma, 50 tonnes of Humanitarian Assistance and Disaster Relief (HADR) material, carried by INS Satpura and INS Savitri, were handed over today in Yangon, Myanmar. The relief materials were presented by India's Ambassador to Myanmar, Abhay Thakur. In a social media post, the Embassy of India in Yangon stated that with six Indian Air Force aircraft and five Indian Navy ships, India's large-scale first-responder assistance has been delivered to Yangon, Naypyitaw, and Mandalay.

<><> Anand 2330

**BAIG:SUSHMA NP-I 31.03.2025**

**MP-LIQUOR BAN**

In Madhya Pradesh, a ban on liquor in 19 religious cities and areas under select gram panchayats including Ujjain, Omkareshwar, Maheshwar, and Maihar, comes into effect from Tuesday. A government official today confirmed that all liquor shops and bars will be closed in the urban limits of Ujjain, Omkareshwar, Maheshwar, Mandleshwar, Orchha, Maihar, Chitrakoot, Datia, Panna, Mandla, Multai, Mandsaur, and Amarkantak. The liquor ban will also be imposed in the gram panchayat limits of Salkanpur, Kundalpur, Bandakpur, Barmankalan, Barmankhurd, and Linga. The BJP government has declared these 19 urban and rural areas as completely sacred, imposing a total liquor ban within their jurisdiction. The decision, announced by Chief Minister Mohan Yadav and approved by the cabinet in a meeting held in Maheshwar on 24th January, this year, was made in recognition of the area's religious significance.

**<><><> BAIG/PTI/0255 Hrs.**

BAIG: SUSHMA NP-1 31/03/2025

**JITENDRA - AP MINISTER**

Andhra Pradesh’s Health Minister, Y. Satya Kumar, today called on Union Minister of Science and Technology, Dr. Jitendra Singh, in New Delhi. During the meeting, the two leaders discussed ways to upscale biotechnology-related projects in the state and enhance ongoing initiatives with central support. Expressing gratitude to the Narendra Modi government for its continued assistance, Satya Kumar emphasized Andhra Pradesh’s commitment to leveraging biotechnology for both healthcare advancements and industrial applications. He highlighted the need for increased cooperation to bring cutting-edge innovations to the state. Dr. Jitendra Singh assured full support from the Centre, reaffirming that biotechnology remains a priority sector under the current government. He stressed the transformative potential of biotechnology in areas such as healthcare, pharmaceuticals, and sustainable startups, noting that Andhra Pradesh could play a key role in driving these advancements

<><> Anand 2336

**US-RUSSIA TALKS**

The Kremlin today said that the United States and Russia were working on ideas around a possible peace settlement in Ukraine and on building bilateral ties. The statement comes after US President Donald

Trump while talking to media said he was angry with Russian President Vladimir Putin over his comments about Ukraine's President Volodymyr Zelenskyy. The Russian President last week criticised the credibility of President Zelenskyy, suggesting that an interim government in Ukraine under the support of the UN could replace him. The US President said he will put secondary tariffs on all oil coming out of Russia if he thinks Moscow is to blame for failing to reach a ceasefire.

Meanwhile, the war in Ukraine continues with Russia carrying out strikes in Kharkiv for a second night, and Ukraine aiming drones at Russia.

In another development, the Swedish government today announced a new military aid package to Ukraine worth 1.2 billion pounds. It is the biggest military aid package till date from the Nordic country. Talking to reporters, Defence Minister Pal Jonson said, Sweden wants to send the message that it is both intensifying its support and increasing its strength and scope. In a post on a social media platform, Mr Jonson said, the package includes support for Ukraine's air defence, artillery, satellite communications and maritime capacity. He added that an export guarantee will be introduced for defence exports so that more companies can support Ukraine by providing requested.

**SWATI/NET/1927**

**IMD**

India Meteorological Department (IMD) has forecast above normal maximum temperature over most parts of the country during April to June this year. IMD Director General, Mrutyunjay Mohapatra said, the minimum temperatures will also be above normal in most regions during this period. He said, from April to June, most parts of north and east India, central India, and the plains of northwest India are expected to experience two to four more heatwave days than normal. Dr Mohapatra said, usually, India records four to seven heatwave days from April to June.

**[(null) - 2100 - MRITUNJAY MOHAPATRA - IMD - ]**

Dr Mohapatra said, the rainfall during April this year is most likely to be normal.

**VISHNU MP-II 01.04.2025**

**IPL T20 CRICKET**

In IPL T20 Cricket, Mumbai Indians defeated Kolkata Knight Riders by eight wickets at the Wankhede Stadium in Mumbai last night. Mumbai

comfortably chased down the target of 117 in 12.5 overs, reaching to 121 runs with the loss of just two wickets. Mumbai opener Ryan Rickelton led the chase with an unbeaten 62 runs off 41 balls, while Suryakumar Yadav followed up with a rapid 27 from just 9 balls to seal the victory.

Earlier, put in to bat first, Kolkata Knight Riders were bundled out for just 116 runs in 16.2 overs. Angkrish Raghuvanshi was the top scorer for Kolkata with 26 runs, while debutant Ashwani Kumar scalped four wickets for Mumbai. He also became the  the first Indian to claim a four-wicket haul on his IPL debut. Kumar was adjudged Player of the Match.

In today's fixture, Lucknow Super Giants will face Punjab Kings at Ekana Cricket Stadium in Lucknow. The match will begin at 7.30 PM. Both teams have 2 points, with Lucknow in third place and Punjab in fifth. Lucknow won their last match against Sunrisers Hyderabad by 5 wickets but lost to Delhi Capitals by 1 wicket. Punjab, on the other hand, defeated Gujarat Titans by 11 runs.

**<><><> NET/CB/0442 HRS**